జూబ్లీహిల్స్ ఫలితాలపై కూకట్‌పల్లి ప్రజల ఉత్కంఠ

- పక్క నియోజకవర్గం కావడంతో మరింత ఆసక్తి

కూకట్‌పల్లి, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఎన్నికల ఫలితాలపై కూకట్‌పల్లి ప్రజలు ఎంతో ఉత్కంఠంతో ఎదురుచూస్తున్నారు. కూకట్‌పల్లికి ఆనుకుని జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉండటంతో ఇక్కడి నాయకులు సైతం తమ పార్టీ అభ్యర్థి విజయం కోసం ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు పక్కనే ఉన్న ఎర్రగడ్డ డివిజన్ ఎన్నికల ఇన్‌చార్జ్‌గా వ్యవహరించారు. ఇక్కడి కార్పొరేటర్‌లు, మాజీ కార్పొరేటర్‌లతో పాటు ముఖ్య నాయకులు, కార్యకర్తలు తమ పార్టీ అభ్యర్థి విజయం కోసం శ్రమించారు. ఈ క్రమంలో నేడు ఎన్నికల ఫలితాలు రానుండటంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. సర్వేలు సైతం ఏకపక్షంగా లేకపోవడం, కొన్నిసార్లు సర్వేలు కూడా తారుమారు అయ్యే పరిస్థితి ఉండటంతో ప్రజలు మాత్రం ఫలితాల కోసం ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.

నాలా వాల్ నిర్మాణ పనుల పరిశీలన

అల్లాపూర్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ పరిధిలోని సఫ్దర్ నగర్‌లో రూ.98 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న నాలా వాల్ పనులను కార్పొరేటర్ సబీహా బేగం గురువారం పరిశీలించారు. డివిజన్‌లోని బస్తీలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని ఆమె పేర్కొన్నారు. వాల్ నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులకు, కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో సఫ్దర్‌నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు అబ్దుల్ హమీద్, కృష్ణ, షేక్ రఫీక్, అబ్దుల్ సలీం పాల్గొన్నారు.

విద్యుత్ అధికారుల బస్తీబాట



ట్రాన్స్‌ఫార్మర్ వద్ద వైర్లను పరిశీలిస్తున్న ఏడీఈ మాణిక్యాలు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ సమస్యలకు సత్వరమే పరిష్కారం చూపుతున్నట్లు టీజీఎస్‌పీడీసీఎల్ కేపీహెచ్‌బీ ఏడీఈ మాణిక్యాలు అన్నారు. ఈ మేరకు కేపీహెచ్‌బీ సెక్షన్ పరిధిలోని రోడ్డు నంబర్-1లో గురువారం సీనియర్ అకౌంట్ ఆఫీసర్ రవికుమార్, ఏఈ బొనిగాల విజయప్రకాష్‌తో కలిసి సంక్షేమ సంఘం సభ్యులు, స్థానిక ప్రజలతో చర్చించారు. బస్తీబాటలో భాగంగా ట్రాన్స్‌ఫార్మర్లు, కేబుల్ వైర్లు, సర్వీస్ వైర్లు ఇతరత్రా సమస్యలు ఏమైనా ఉంటే మా దృష్టికి తీసుకొస్తే తక్షణమే పరిష్కరిస్తామని స్థానికులకు హామీ ఇచ్చారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 29, వంకాయ 40, బెండకాయ 58, పచ్చి మిర్చి 38, బజ్జి మిర్చి 45, కాకరకాయ 45, బీరకాయ 45, క్యాబేజీ 20, బీన్స్ 58, క్యారెట్ 60, గోబి పువ్వు 30, దొండకాయ 60, చిక్కుడు కాయ 60, గోరు చిక్కుడు 65, బీట్‌రూట్ 28, క్యాప్సికం 47, ఆలుగడ్డ 28, కీర 23, దోసకాయ 23, సొరకాయ 25, పొట్లకాయ 23, కంద 45, ఉల్లిపొరక 55, ఉల్లిగడ్డ 22, మామిడి కాయ 15-20, అరటికాయ 10-11, చామగడ్డ 26, ముల్లంగి 6-8, చిలగడ దుంప 40, గుమ్మడికాయ 50, నిమ్మకాయలు 20-24, మునగ కాయలు 10-12, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 45, ఎండు మిర్చి 180, అల్లం 100, వెల్లుల్లి 160, చింతపండు 180, పండు మిర్చి 80, ఉసిరి 100, కరివేపాకు 80, పర్వల్ రూ.40, పల్లికాయ 70, లోబా 40, ఆకాకరకాయ 100. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

రేపటి నుంచి సత్యసాయి శత జయంతి ఉత్సవాలు



బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోని సత్యసాయి మందిరం

ఖేల్‌కాలనీ, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): శనివారం నుంచి తొమ్మిది రోజుల పాటు నిర్వహించే సత్యసాయి శత జయంతి ఉత్సవాలకు బాబా మందిరం ముస్తాబవుతోంది. బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోని మందిరంలో సత్యసాయి 100వ జయంతి సందర్భంగా భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. శనివారం 15వ తేదీ నుంచి ఈ నెల 23 వరకు ఉత్సవాలు నిర్వహించనున్నారు. శనివారం ఓంకారం, సుప్రభాతం, నగర సంకీర్తన, వేద పారాయణం, వాడల్లో చీరలు, దుప్పట్ల పంపిణీ కార్యక్రమాలు జరుగుతాయని నిర్వహకులు తెలిపారు. ప్రతి రోజూ విశేష పూజలు, భజనలతో పాటు 16న సాయి గాయత్రి పారాయణం, 17న శివపార్వతి కల్యాణం, 18న దుర్గాసప్తశతి పారాయణం, 19న సామూహిక సత్యసాయి వ్రతాలు, 20న తండూలార్చన, 21న వాడల్లో నారాయణ సేవ, 22న సాయిగాయత్రి పారాయణం, 23న మహానారాయణ సేవతో శతజయంతి ఉత్సవాలు ముగుస్తాయి.

16న అథ్లెటిక్ మీట్



పోటీల వివరాలను వెల్లడిస్తున్న నిర్వాహకులు

ఖేల్‌కాలనీ, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): సంగారెడ్డి జిల్లా మాస్టర్ అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా స్థాయి అథ్లెటిక్ మీట్ నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోని హాకీ మైదానంలో ఈ నెల 16న నిర్వహిస్తున్న క్రీడా పోటీల వివరాలను భెల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కన్వీనర్ బి.గురవారెడ్డి, నిర్వాహకులు సోము సత్యనారాయణ, ఎస్.అంతిరెడ్డి, బి.శంకర్, కె.ప్రసాద్, జి.రాఘవరావు, ఎ.సుమలత వెల్లడించారు. 30 సంవత్సరాలు పైబడిన వారు పోటీలకు అర్హులని, పురుషులు, మహిళల విభాగాల్లో వేరువేరుగా ఆదివారం ఉదయం 7 గంటల నుంచి పోటీలు ప్రారంభమవుతాయన్నారు. జిల్లా వ్యాప్తంగా దాదాపు 250 మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొంటారన్నారు. ప్రతి క్రీడాకారుడు గరిష్ఠంగా మూడు పోటీల్లో పాల్గొనవచ్చారు.

ఈ విభాగాల్లో పోటీలు..

రన్నింగ్‌లో 100 మీటర్లు, 200 మీటర్లు, 400 మీటర్లు, 800 మీటర్లు, 1500 మీటర్ల విభాగాల్లో పోటీలు ఉంటాయని చెప్పారు. లాంగ్ జంప్, ట్రిపుల్ జంప్, డిస్క్‌త్రో, జావెలిన్‌త్రో, పోటీలు జరుగుతాయని, నడక పోటీలను వివిధ విభాలుగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోటీల్లో పాల్గొనాలనుకునే క్రీడాకారులు గుర్తింపు కార్డుతో హాజరవ్వాలని, పోటీల్లో గెలిచిన వారు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటాని వారు పేర్కొన్నారు. ఇతర వివరాల కోసం 9866349719, 9866256168లలో సంప్రదించాలని సూచించారు.

ఆడించరు.. డబ్బులు చెల్లించరు!

- విద్యార్థుల క్రీడలపై దృష్టిసారించని స్కూళ్ల నిర్వాహకులు
- ఆటలు ఆడిస్తామని విద్యాశాఖకు చెబుతున్న వైనం
- గ్రౌండ్స్‌కు యుటిలిటీ చార్జీలు చెల్లించడంలో అలసత్వం
- క్షేత్రస్థాయిలో పరిశీలించని అధికారులు



రమ్య గ్రౌండ్‌లో ఆడుకుంటున్న విద్యార్థులు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో పిల్లలు అపార్ట్‌మెంట్ గదుల్లో మగ్గిపోతున్నారు. పిల్లలను ఆడించాలని నిబంధన ఉన్నా.. అవేమీ పట్టించుకోవడం లేదు. నామ్‌కే వాస్తేగా 11 నెలల్లో 75 గంటల పాటు పిల్లలను ఆడిస్తామని ఎంఈవో, డీఈవోకు చెప్పడమే కానీ వాస్తవ పరిస్థితుల్లో అవేం కనిపించడం లేదు. తాజాగా జీహెచ్‌ఎంసీ గ్రౌండ్ యుటిలిటీ చార్జీలు పే చేయమని స్కూల్స్ నిర్వాహకులను అడిగితే మేం వాడుకునేదే తక్కువే కదా అని పెదవి విరుస్తున్నట్లు తెలిసింది. దీంతో అధికారులకు ఏం చేయాలో పాలుపోవడం లేదు.

జంట సర్కిళ్లలో ఇదీ పరిస్థితి..

జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిళ్ల పరిధిలోని సుమారు 300 పాఠశాలలు స్థానికంగా ఉన్న జీహెచ్‌ఎంసీ గ్రౌండ్స్‌ను వినియోగించుకుంటున్నట్లు విద్యాశాఖ అధికారులకు 2025-26 విద్యాసంవత్సరం ప్రారంభంలోనే నివేదించారు. జీహెచ్‌ఎంసీకి కనీసం రూ.11వేలు చెల్లిస్తే 75 గంటల పాటు ఆడుకోవచ్చు. ఆయా పాఠశాలల విద్యార్థుల సంఖ్య? ఎన్ని గంటల పాటు ఆడించుకుంటారు? ఎంత చెల్లించాలనేది ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. పదుల సంఖ్యలో క్రీడా మైదానాలు ఉన్నాయి. ఇప్పటి వరకు 50 స్కూల్స్ నుంచి కూడా పేమెంట్స్ రాలేదంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. మూసాపేట్ సర్కిల్‌లో కేపీహెచ్‌బీ, బాలాజీనగర్, అల్లాపూర్, మూసాపేట్, ఫతేనగర్ వార్డులు.. కూకట్‌పల్లి సర్కిల్‌లో హైదర్‌నగర్, ఆల్విన్ కాలనీ, వివేకానందనగర్, కూకట్‌పల్లి, బాలానగర్, ఓల్డ్‌బోయిన్‌పల్లి వార్డులు ఉన్నాయి. ఆయా ప్రాంతాల్లో ఉన్న మైదానాలు, స్కూల్స్‌ను గుర్తించి సకాలంలో గ్రౌండ్ యుటిలిటీ చార్జీలు చెల్లించేలా కోచ్‌లపై బాధ్యతలు పెట్టారు. దీంతో పాఠశాలల జాబితా తీసుకొని స్కూల్స్‌ను విజిట్ చేసే యోచనలో ఉన్నారు. స్పోర్ట్స్ ఖజానా నింపేందుకు ఎప్పుడూ ఇంత సీరియస్‌గా తీసుకోని అధికారులు ఇప్పుడు ఫోకస్ పెట్టడం ఏంటో అర్థం కావడం లేదని ప్రభుత్వ స్కూల్స్ వర్గాల్లో చర్చ నడుస్తోంది. పిల్లలు ఆడుకుంటున్నారా? లేదా అనేది మాకు అవసరం లేదు. మీరు ఆన్‌లైన్‌లో గ్రౌండ్ బుక్ చేసుకున్నారు కాబట్టి డబ్బులు చెల్లించాలనే నిబంధనతో ఒత్తిడి తెస్తున్నట్లు తెలిసింది. స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అధికారుల ఆలోచన బాగానే ఉన్నా పిల్లలు చదువుతో పాటు క్రీడలు ఆడుతున్నారా లేదా అనేదానిపై విద్యాశాఖ అధికారులు ఫోకస్ పెట్టాల్సిన అవసరం ఉంది. చదువుతో పాటు క్రీడలు లేకపోతే భవిష్యత్తులో అనారోగ్య సమస్యలు తప్పవని చిన్నారుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.

మైదానాలను తనిఖీ చేస్తున్నాం

స్కూల్స్ నుంచి పిల్లలు గ్రౌండ్స్‌లో ఆడుకునేందుకు వస్తున్నారు. కానీ జీహెచ్‌ఎంసీకి యుటిలిటీ చార్జీలు పే చేయకుండా దాటవేస్తున్నారు. దీంతో క్రీడా మైదానాలను ఆకస్మికంగా తనిఖీ చేస్తున్నాం. బకాయిలు పడ్డ స్కూల్స్‌కు వెళ్లి చార్జీలు చెల్లించమని అడుగుతున్నాం.

- వీరానందం, గేమ్స్ ఇన్‌స్పెక్టర్, కూకట్‌పల్లి జోన్

సైబర్ నేరాలు, డ్రగ్స్‌పై విద్యార్థులకు అవగాహన

కూకట్‌పల్లి, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): సైబర్ నేరాలు 80 శాతం వరకు మొబైల్ ద్వారనే జరుగుతున్నాయని బాలానగర్ ఎస్‌హెచ్‌వో నర్సింహరాజు తెలిపారు. బాలానగర్‌లోని బ్రైట్ కాన్వెంట్ హైస్కూల్‌లో విద్యార్థులకు బాలానగర్ ఎస్‌హెచ్‌వో, ఎస్సై సరితారెడ్డి సైబర్‌దాడులు, మాదకద్రవ్యాలతో కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్‌హెచ్‌వో మాట్లాడుతూ.. ఈజీ మనీ పేరుతో వచ్చే ఫోన్‌కాల్స్, మెసేజ్‌లు మోసపూరితమైనవిగా గుర్తించాలన్నారు. డిజిటల్ అరెస్ట్ పేరిట సైబర్‌నేరగాళ్ల బెదిరింపులకు పాల్పడుతున్నారని, అసలు డిజిటల్ అరెస్ట్ అనేదే ఉండదన్నారు. అపరిచితుల నుంచి వచ్చే ఏపీకే ఫైల్స్, మెయిల్స్ తెరవకూడదన్నారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులకు సైబర్‌దాడులపై అవగాహన కల్పించాలని సూచించారు. ఆన్‌లైన్‌లో అపరిచితులకు దూరంగా ఉండాలని, బ్యాంకు లావాదేవీలు, ముఖ్యంగా ఓటీపీలు ఎవరికీ చెప్పవద్దని, ఏ బ్యాంకు సిబ్బంది కూడా ప్రజలను ఖాతా వివరాలు అడగరని చెప్పారు.

డ్రగ్స్‌కు అలవాటు పడితే జీవితం అంధకారమే..

మాదకద్రవ్యాలకు అలవాటు పడితే భవిష్యత్తు నాశనమవుతుందని ఎస్‌హెచ్‌వో నర్సింహరాజు అన్నారు. డ్రగ్స్‌కు విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. మాదకద్రవ్యాల నివారణకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై పెట్టుకున్న ఆశలు వమ్ముచేయకుండా చక్కగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సీఐ నర్సింహరాజు

సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలి



సీసీ రోడ్డు పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

హైదర్‌నగర్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్‌కాలనీ ఫేజ్-1 సాయి కల్యాణ మండపం వెనుకవైపు రూ.25లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీపడకుండా పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్మాణం పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, పోశెట్టిగౌడ్, వెంకటేష్‌గౌడ్, రఘు, నరసింగరావు, కృష్ణయ్య, ఖాదీర్, ఇజాక్, గోపీచంద్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సమాజానికి ఉపయోగపడే పనులు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న సుజనప్రభ

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): ఎన్ని రోజులు బతికామన్నది ముఖ్యం కాదని, జీవించి ఉన్నంత కాలం సమాజానికి ఏ విధంగా ఉపయోగపడ్డాం అనేది ఆలోచించాలని వక్తలు అన్నారు. కేపీహెచ్‌బీ సప్త శక్తి సంఘం కార్యక్రమం గురువారం కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్-1లోని సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సరస్వతీ పీఠం తెలంగాణ ప్రాంత బాలిక విద్య ప్రముఖ్ డా.పీచార నీలిమారావు హాజరయ్యారు. ఆడ, మగ పిల్లల మధ్య వ్యత్యాసం లేకుండా చూడాలని, బాగా చదివించి ప్రయోజకులను చేయాలని ఆమె సూచించారు. పిల్లల ప్రవర్తన, తోటి వారికి సహాయం తదితర అంశాలపై విపులంగా వివరించారు. సుజనప్రభ, కోన లక్ష్మీకుమారి, లక్ష్మీవర్ధని మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ, విలువలతో కూడిన నడవడిక, విద్య, ఉద్యోగం, సేవా రంగాల్లో రాణించే అంశాల గురించి వివరించారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తే విజయాలు సొంతం అవుతాయన్నారు. మహిళల హక్కులు, సమాజాభివృద్ధికి చేస్తున్న కృషిని గుర్తించి విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వరలక్ష్మీ, లయన్స్ క్లబ్ బంజారాహిల్స్ కెల్లా శ్రీలతను సన్మానించారు.

మద్యం షాపు వద్దంటూ మహాధర్నా



మద్యం షాపు వద్దంటూ ధర్నా చేస్తున్న కాలనీవాసులు

హైదర్‌నగర్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి భాగ్యనగర్ కాలనీ ప్రధాన రహదారిలోని ఓ సెల్లార్‌లో ఉన్న వైన్ షాపును తొలగించాలంటూ భాగ్యనగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు గురువారం ధర్నా చేపట్టారు. ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ధర్నా నిర్వహించారు. ఇటీవల విడుదల చేసిన మద్యం టెండర్లలో మరోసారి కృష్ణవేణి బిల్డింగ్‌లోని సెల్లార్‌లో వైన్‌షాపు నిర్వహించడం ద్వారా తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానిక మహిళలు వాపోయారు. మెట్రోకి దగ్గరగా ఉండడం, పక్కనే విద్యా సంస్థలు, సాయిబాబా ఆలయం ఉన్నా మద్యం షాపు నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. ఉదయం, సాయంత్రం, రాత్రిఅనే తేడా లేకుండా మందుబాబులు తాగి చిందులేస్తున్నారని, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని వాపోయారు. మద్యం తాగి సమీపంలోని పార్కులో పడుకుంటున్నారని, పోలీసులు, మున్సిపల్ సిబ్బంది నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జోనల్ అధికారులతో పాటు ఎక్సైజ్ అధికారులు వెంటనే స్పందించి ఇక్కడి నుంచి మద్యం షాపును తొలగించాలని కాలనీవాసులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భాగ్యనగర్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

సీవరేజ్ లైన్ పనులు త్వరలో ప్రారంభిస్తాం

కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

హైదర్‌నగర్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ హెచ్‌ఎంటీ హిల్స్ కాలనీ, ఇందిరానగర్ కాలనీ వరకు నూతనంగా నిర్మించే సీవరేజ్ లైన్ కోసం విద్యుత్, హెచ్‌ఎండబ్ల్యూఎస్‌ఎస్‌బీ అధికారులతో కలిసి జాయింట్ పరిశీలనలో కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. హెచ్‌టీ లైన్ కింద నుంచి ఉన్నందున అధికారులు పరిశీలించి సమస్యను పరిష్కరిస్తారన్నారు. త్వరలోనే పనులు ప్రారంభించి పూర్తిచేస్తామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని, డివిజన్ అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఏఈ ప్రియాంక, సూపర్‌వైజర్ నరేంద్ర, ఎలక్ట్రికల్ ఏఈ దయానంద్, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహదేవ్, నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.



అధికారులతో కలిసి సీవరేజ్ లైన్ వేసే ప్రాంతాన్ని పరిశీలిస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

కుసుమకుమార్‌కు అభినందన



ఏఐసీసీ కార్యదర్శిగా బాధ్యతలు తీసుకొని గాంధీ భవన్‌కు వచ్చిన కేజీఎఫ్ వ్యవస్థాపకుడు జెట్టి కుసుమకుమార్‌ను గురువారం కేపీహెచ్‌బీ, హైదర్‌నగర్ నేతలు కలిసి గజమాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.

- కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి).

ఇష్టారాజ్యంగా బ్యానర్లు, ఫ్లెక్సీల ఏర్పాటు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీలో ఫ్లెక్సీలు, బ్యానర్లు ఇష్టారాజ్యంగా ఏర్పాటు చేస్తున్నారు. కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిళ్ల పరిధిలో అధికారుల కనుసన్నల్లోనే వ్యాపారులు, రాజకీయ నాయకులు జీహెచ్‌ఎంసీ ఖజానాకు గండి పడేలా కొందరు ఉద్యోగుల వ్యవహారం ఉందనే ప్రచారం జరుగుతోంది. నిజాంపేట్ క్రాస్ రోడ్డు, జేఎన్‌టీయూ, నెక్సస్ మాల్, రమ్య గ్రౌండ్, టెంపుల్ బస్టాపు, కేపీహెచ్‌బీ కమాన్, మూసాపేట్, కూకట్‌పల్లి వై జంక్షన్, నర్సాపూర్ చౌరస్తా ప్రాంతాల్లో రౌండ్ ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారు.

అధికారుల తీరుపై విమర్శలు..

అధికార పార్టీ నాయకులు, ఆమ్యామ్యాలు ఇచ్చే వారివి మాత్రం తీసేయకుండా ఉంటున్నారట. ఎన్‌ఫోర్స్‌మెంట్ వెహికల్ వచ్చిందంటే చాలు వారు అడిగినంత ముట్టజెప్పాల్సిందేనట. లేదంటే చించేస్తాం.. తొలగిస్తాం అంటూ బెదిరించడం కామన్ అయిందని కేపీహెచ్‌బీలో చర్చించుకుంటున్నారు. తాజాగా అధికార పార్టీకి చెందిన ఒక ఫ్లెక్సీ ఉంచి మిగతా వాటిని తీసేయడం చర్చనీయాంశమైంది. అత్యంత రద్దీ కూడళ్లలో ఇటువంటివి ఏర్పాటు చేయడం తప్పు. కానీ రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గి వారాల తరబడి ఉంచడం ఎంత వరకు కరెక్ట్ అని జనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పుట్టినరోజు, పెళ్లిరోజు, షోరూం ప్రారంభం, ఎగ్జిబిషన్, సినీ, రాజకీయ నాయకులకు స్వాగతం, కళాశాలల ప్రారంభోత్సవం, కార్తీక వనభోజనాలు, రాజకీయ నాయకుల జయంతి, వర్ధంతి కోసం ఎటువంటి అనుమతులు లేకుండా జంట సర్కిళ్ల పరిధిలో రోజూ ఎక్కడో ఓ చోట వీటిని ఏర్పాటు చేస్తూనే ఉంటారు. అరికట్టాల్సిన అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఫ్లెక్సీలను ఎంత ప్రమాదకరంగా ఏర్పాటు చేస్తున్నా జీహెచ్‌ఎంసీ, ట్రాఫిక్ అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



జేఎన్‌టీయూ చౌరస్తాలో అధికార ఫ్లెక్సీ ఉంచి మిగతా వాటిని చించేసిన ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది

ట్రాన్స్‌కో 1104 యూనియన్ వైస్ ప్రెసిడెంట్‌గా సునీత



నియామకపత్రం అందుకుంటున్న సునీత

హైదర్‌నగర్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో విద్యుత్ కార్మికుల సమస్యలపై పోరాడుతున్న ట్రాన్స్‌కో 1104 యూనియన్ వైస్ ప్రెసిడెంట్‌గా కూకట్‌పల్లిలోని అడ్డగుట్టకు చెందిన కమ్మిలి సునీత నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు జి.సాయిబాబా నుంచి సునీత నియామకపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా సునీత తనకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని ఆమె పేర్కొన్నారు.



పూజల్లో పాల్గొన్న కేఎం ప్రతాప్‌గౌడ్ కుటుంబసభ్యులు

వైభవంగా శివపార్వతుల కల్యాణ మహోత్సవం

పేట్‌బషీరాబాద్, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ గ్రామంలోని వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలో శివపార్వతుల కల్యాణ మహోత్సవం గురువారం కనుల పండువగా జరిగింది. ఈ ఉత్సవానికి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షుడు కేఎం ప్రతాప్‌గౌడ్ కుటుంబ సమేతంగా హాజరై పూజలను తిలకించారు. ఈ మహోత్సవం శ్రీరామాంజనేయ యువజన సంఘం వారి సౌజన్యం, శ్రీఅన్నపూర్ణ అన్నదాన నిధివారి ఆధ్వర్యంలో నిర్వహించారు. పల్లకి సేవా, సాంస్కృతిక కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. ప్రతి ఏడాది మాదిరిగానే కార్తీక మాస దీపోత్సవం సందర్భంగా ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు తిరుమల మధుసూదనాచార్యులు, నేరేళ్ల మోహనాచార్యులు, తిరుమల కృష్ణచైతన్య, రామానుజాచార్యులు, హరిప్రసాదచార్యులు, యువజనసంఘం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



పూజల్లో పాల్గొన్న భక్తులు



ఎమ్మెల్యే వివేకానంద్‌కు సమస్యలను వివరిస్తున్న డబుల్ బెడ్‌రూం వాసులు

'డబుల్' ఇళ్ల వాసుల సమస్యలను పరిష్కరించాలి

పేట్‌బషీరాబాద్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యలను పరిష్కరించేందుకే నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్నానని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. పేట్‌బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయనను కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలు కాలనీల ప్రజలు, సంఘాల సభ్యులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలను వివరించి పరిష్కరించాలని కోరారు. అలాగే దుండిగల్ మున్సిపాలిటీలోని డి పోచంపల్లి డబుల్ బెడ్‌రూమ్ 11వ బ్లాక్ ఇళ్ల సముదాయంలో వారు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సముదాయంలోని ఖాళీ స్థలంలో పార్కు, ఆలయాన్ని నిర్మించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు.

జాతీయ స్విమ్మింగ్ పోటీలకు సాయిప్రణీత్ ఎంపిక

దుండిగల్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : జీయాన్ స్పోర్ట్స్ స్విమ్మింగ్ అకాడమిలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వికారాబాద్ జిల్లా ఆధ్వర్యంలో గురువారం భౌరంపేటలో స్విమ్మింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో భౌరంపేట జెడ్పీహెచ్ఎస్ పదో తరగతి చదువుతున్న బండారి కల్యాణరావ్, నవనీతల కుమారుడు బండారి సాయిప్రణీత్ సత్తాచాటాడు. స్విమింగ్ 100, 200 మీటర్ల బటర్‌ఫ్లై, 200 మీటర్ల బెస్ట్ స్ట్రోక్ పోటీల్లో మూడు గోల్డ్ మెడల్స్ సాధించి జాతీయ స్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎన్.రామిరెడ్డి, ఫిజికల్ స్కూల్ అసిస్టెంట్ వెంకటనారాయణ పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం



సర్వర్ పని చేయక హాల్‌లో వేచి ఉన్న క్రయ, విక్రయదారులు

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సర్వర్ డౌన్

- నిలిచిన పౌరసేవలు
- ఇబ్బందులు పడుతున్న క్రయ,విక్రయదారులు

షాపూర్‌నగర్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి రిజిస్ట్రేషన్ తదితర పనులపై వస్తున్న ప్రజలు వారం రోజులుగా సర్వర్ డౌన్ సమస్యతో ఇబ్బందులు పడ్డారు. సర్వర్ డౌన్ అయిందని డాక్యుమెంట్ రైటర్లను కార్యాలయం లోపలికి అనుమతించడం లేదు. ఈ నేపథ్యంలో డాక్యుమెంట్లను ఏ కౌంటర్‌లో సమర్పించాలో తెలియక క్రయవిక్రయదారులు అయోమయానికి గురవుతున్నారు. సాంకేతిక సమస్య వల్ల స్లాట్ బుకింగ్ చేసుకున్న వారి సమయం ముగిసి స్లాట్ రద్దయిపోతోంది. అన్ని పత్రాలను సిద్ధం చేసుకొని దూర ప్రాంతాల నుంచి ఎంతో డబ్బు, సమయం వెచ్చించి వచ్చిన వారు స్లాట్ రద్దు కావడంతో ఉసూరు మంటూ తిరిగి వెళ్తున్నారు. ఒకపక్క సర్వర్ డౌన్, మరో పక్క సిబ్బంది కొరత కారణంగా కుత్బుల్లాపూర్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో పనులు నత్తనడకన సాగుతు న్నాయని పలువురు వాపోయారు. డాక్యుమెంట్ రైటర్లను కార్యాలయంలోకి అనుమతిస్తే త్వరంగా పనులు పూర్తయ్యేందుకు అవకాశం ఉంటుందని క్రయవిక్రయదారులు అంటున్నారు. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి పార్కింగ్ సదుపాయం లేకపోవడంతో కార్యాలయం బయట వాహనాలు నిలపడంతో ట్రాఫిక్ పోలీసులు జరిమానాలు విధిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. రిజిస్ట్రేషన్ శాఖ ఉన్నతాధికారులు సర్వర్ డౌన్ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ట్రాన్స్‌కో 1104 యూనియన్ వైస్ ప్రెసిడెంట్‌గా సునీత

హైదర్‌నగర్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో విద్యుత్ కార్మికుల సమస్యలపై పోరాడుతున్న ట్రాన్స్‌కో 1104 యూనియన్ వైస్ ప్రెసిడెంట్‌గా కూకట్‌పల్లిలోని అడ్డగుట్టకు చెందిన కమ్మిలి సునీత నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు జి.సాయిబాబా నుంచి సునీత నియామకపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా సునీత తనకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని ఆమె పేర్కొన్నారు.



నియామకపత్రం అందుకుంటున్న సునీత

మత్తు డ్రైవింగ్ వద్దు!

- డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడితే జైలు, జరిమానా తప్పదు
- కేసు తీవ్రతను బట్టి రూ. 10 వేల వరకు జరిమానా, ఆరు నెలలు కారాగారం
- అల్వాల్ ట్రాఫిక్ పీఎస్ పరిధిలో ఈ ఏడాదిలో 848 కేసులు నమోదు



వాహనదారులను తనిఖీలు చేస్తున్న ట్రాఫిక్ పోలీసులు

పేట్‌బషీరాబాద్, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): తాగి వాహనాన్ని నడుపుతూ పోలీసులకు పట్టుబడితే సామాజిక సేవ, జైలుశిక్ష , జరిమానా తప్పదని పోలీసులు హెచ్చరిస్తున్నారు. మద్యం తాగి వాహనం నడుపుతూ తమతో పాటు ఇతరుల ప్రాణాలకు ముప్పు తెస్తున్న మద్యం ప్రియులను నియంత్రించేందుకు డ్రంకెన్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని ట్రాఫిక్ పోలీసులు స్పష్టం చేస్తున్నారు. మోటారు వాహన చట్టం 2019 ప్రకారం మద్యం తాగి పట్టుపడితే కేసు తీవ్రతను బట్టి న్యాయస్థానం రూ. 10 వేల వరకు జరిమానా, ఆరు నెలలు వరకు జైలుశిక్ష విధిస్తుంది.

- అల్వాల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో జనవరి 2025 నుంచి అక్టోబరు వరకు 848 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయి. వీరిలో 830 మంది ద్విచక్ర వాహనదారులు ఉన్నారు. న్యాయస్థానం వీరందరికి కలిపి మొత్తం 20 లక్షల 92వేల 200 రూపాయల జరిమానా వేయడంతో పాటు కొందరికి జైలు శిక్ష, కొందరికి సామా జిక సేవ శిక్ష విధించింది. 51 మందికి సామాజిక సేవ, 25మందికి జైలుశిక్ష విధించినట్టు పోలీసులు తెలిపారు.
- పోలీసు తనిఖీల్లో ఇబ్బందులు పడరాదనుకుంటే వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెంట్ ధరించడంతో పాటు డ్రైవింగ్ లైసెన్స్, వాహనం ఆర్‌సీ, ఇన్సూరెన్స్ పత్రాలతో పాటు పొల్యూషన్ సర్టిఫికెట్ తప్పనిసరిగా తగ్గర ఉంచుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు. ఒకసారి మద్యం తాగి పట్టుబడి రెండవసారి పట్టుబడితే జడ్జి తీర్పుకు వాహనదారులు కట్టుబడి ఉంటూ నడుచుకోవాల్సిన పరిస్థితి ఉంటుంది. మందు తాగేవారు ఇతరులకు ఇబ్బంది కలుగకుండా వాహనాలను నడుపుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

తరచూ తనిఖీలు

డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడితే కఠిన శిక్షతో పాటు జరిమానా పడే అవకాశం ఉంది. ప్రజలెవ్వరూ తాగి వాహనాలను నడపొద్దు. ప్రధాన కూడళ్లతో పాటు రోడ్లపై తరచూ తనిఖీలు చేపడుతున్నాం. మద్యం తాగి పట్టుబడిన వారు ఉద్యోగులై రెండు రోజులకు మించి జైలుకు వెళ్తే వారి వివరాలతో సంబంధిత శాఖకు సమాచారం ఇచ్చి శాఖపరమైన చర్యలకు సిఫారసు చేస్తాం. మద్యం తాగి వాహనాలను నడిపే ముందు ఒక్కసారి తమ కుటుంబ సభ్యులను గుర్తుకు తెచ్చుకోవాలి. మద్యం తాగే అలవాటు ఉన్నవారు ఇంట్లోనే తాగాలి. తనిఖీల్లో పట్టుబడి ఇబ్బందులను కొని తెచ్చుకోవద్దు.

- శంకరయ్య, అల్వాల్ ట్రాఫిక్ సీఐ



ఎన్నికలు నిర్వహించొద్దంటున్న హిల్ కౌంటీవాసులు

హిల్ కౌంటీ ఎన్నిక ప్రక్రియను అడ్డుకున్న స్థానికులు

నిజాంపేట, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : బాచుపల్లి హిల్ కౌంటీ విల్లాలలో ఎన్నికల ప్రక్రియను నివాసితులు అడ్డుకున్నారు. 12 మంది సభ్యులు గల బోర్డులో జరిగిన అంతర్గత విభేదాల కారణంగా ఈయేడాది అక్టోబరు 16వ తేదీన డీజీఓ ఆదేశాల మేరకు సొసైటీ బ్యాంక్ ఖాతాను ఫ్రీజ్ చేశారు. దీంతో నీటి సరఫరా, విద్యుత్ బిల్లులు, సిబ్బంది జీతాల చెల్లింపులో ఇబ్బందులు ఎదురయ్యాయి. అయితే అక్టోబరు 19వ తేదీన 90 శాతం మంది సభ్యులు బోర్డును రద్దు చేసి 12 పోస్టులకు కొత్తగా ఎన్నికలను జరపాలని తీర్మానం చేశారు. అయితే కొందరు మైనార్టీ సభ్యులు, విశ్రాంత ఉద్యోగి అనధికారికంగా ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయించి ఎన్నికలు జరపాలని చూడటంతో స్థానికులు అడ్డుకున్నారు. గురువారం ఎన్నికల అధికారి నామినేషన్లు స్వీకరించేందుకు రాగా స్థానికులు శాంతియుతంగా అడ్డుకోవడంతో చేసేదేమీలేక వెనుదిరిగారు. సక్రమంగా సొసైటీ ఎన్నికలు నిర్వహించేలా చూడాలని అధికారులను స్థానికులు కోరారు. కార్యక్రమంలో శ్రీనివాస్, శివప్రసాద్, ధర్మనందపాల్, డాక్టర్లు సునిత, స్వప్న, ధీరజ్, ప్రవీణ్, జ్యోత్స్న, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.



లబ్ధిదారులకు ఎల్‌ఓసీలను అందజేస్తున్న బీఆర్‌ఎస్ నేతలు

ముఖ్యమంత్రి సహాయ నిధి ఎల్‌ఓసీల పంపిణీ

కుత్బుల్లాపూర్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : రంగారెడ్డినగర్ డివిజన్‌లోని నెహ్రూనగర్‌కు చెందిన ఇక్బాల్ ఖాన్, కొంపల్లిలోని దూలపల్లికి చెందిన శంకర్‌లు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్నారు. చికిత్స చేయించుకునే స్తోమత లేకపోవడంతో స్థానిక నాయకులు సలహాతో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను ఆశ్రయించారు. స్పందించిన ఆయన ఇక్బాల్ ఖాన్‌కు రూ.1.25 లక్షలు, శంకర్‌కు రూ.2.50 లక్షలను ముఖ్యమంత్రి సహాయ నిధి ఎల్‌ఓసీలను మంజూరు చేయించారు. ఈమేరకు గురువారం చింతల్‌లోని క్యాంపు కార్యాలయంలో బీఆర్‌ఎస్ నాయకులు కార్తీక్ గౌడ్, షకీల్, బాలునేత, తేజ యాదవ్‌లు లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.

ఎక్కడ చూసినా గుంతల రోడ్లే!

- గుంతలు పడి కంకర తేలి ..
- రాకపోకలకు జనం అవస్థలు
- మరమ్మతులు చేపట్టని అధికారులు



గాజులరామారం ప్రభుత్వ పాఠశాల వద్ద కంకర తేలి అధ్వానంగా తయారైన రోడ్డు

గాజులరామారం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): రోడ్డుపై గుంతలతో వాహనదారులు, స్థానికులు ఇబ్బందులు పడుతుంటే అధికారులు పట్టించుకోవడంలేదు. గాజులరామారం డివిజన్‌లోని ఏ గల్లీ, బస్తీలు చూసినా అధ్వానమైన రోడ్లే దర్శనమిస్తున్నాయి. ముఖ్యంగా గాజులరామారం చౌరస్తా నుంచి గాజులరామారం వెళ్లే రోడ్డు ప్రాథమిక పాఠశాల దగ్గర, మహదేవపురం వినాయకుడి ఆలయం దగ్గర రోడ్డు, దేవేందర్‌నగర్, రావినారాయణరెడ్డినగర్ మూల మలుపు వద్ద రోడ్లన్నీ అధ్వానంగా ఉన్నాయి. నెల రోజుల నుంచి ఇదే పరిస్థితి నెలకొన్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఈ రోడ్డులో రాత్రి సమయంలో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు చెప్తున్నారు. కుత్బుల్లాపూర్ మండల తహసీల్దార్ కార్యాలయానికి వచ్చే వారితో పాటు కైసర్‌నగర్ నుంచి బాచుపల్లికి వెళ్లే వారు ఈ మార్గంలో అధికంగా వెళ్తుంటారు.

ద్విచక్ర వాహనాలు మొదలుకుని భారీ వాహనాలు ఈ రోడ్డుపై రాకపోకలు సాగిస్తుంటాయి. రావినారాయణరెడ్డినగర్ మూలమలుపు వద్ద ఉన్న రోడ్డు పాడవడంతో ఎదురెదురుగా వచ్చే వాహనాలు ఎటూ వెళ్లలేక ఒక వాహనం వెళ్లే వరకు మరో వాహనం నిలిచి ఉండాల్సి వస్తోంది. వినాయక ఆలయం వద్ద రెండురోడ్లు అందుబాటులో ఉన్నా.. ఒక రోడ్డు పాడు కావడంతో ఒక్కరోడ్డుపైనే రాకపోకలు సాగిస్తుంటారు. అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా ఎవ్వరు పట్టించుకోవడంలేదని, పన్నుల రూపంలో ప్రతియేటా కోట్లాది రూపాయలు చెల్లిస్తున్నా ప్రధాన రోడ్లు అటుంచి కనీసం కాలనీలు, బస్తీల్లోని ప్రధాన రోడ్లను అభివృద్ధి చేయకుండా గాలికి వదిలేస్తున్నారని స్థానికులు అధికారుల తీరుపై మండిపడుతున్నారు. రోడ్లపై గుంతలను పూడ్చడానికి మాన్‌సూన్ బృందాలు అందుబాటులో ఉన్నా వాటి పని తీరు అంతంత మాత్రమేనని అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్లను బాగు చేయాలని ఆయా కాలనీల ప్రజలు కోరుతున్నారు.

ఓవర్ లోడ్‌పై నియంత్రణేది?

- నిబంధనలు పట్టని గూడ్స్ వాహనదారులు
- పరిమితికి మించి బరువు తరలింపు
- తరచూ ప్రమాదాలు
- ఆందోళన వ్యక్తం చేస్తున్న ప్రజలు



జీడిమెట్ల పీఎస్ ఎదురుగా పరిమితికి మించి ఇనుప చువ్వలను తీసుకెళ్తున్న ఆటో ట్రాలీ

కుత్బుల్లాపూర్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో గూడ్స్ వాహనాలు నిబంధనలు పాటించడం లేదు. ప్రధానంగా ఓవర్ లోడ్‌తో వెళ్లడం వల్ల ఇతర వాహనదారులు, ప్రయాణికులు భయాందోళనకు గురవుతున్నారు. వేగంగా వెళ్తున్న సమయంలో టాటా ఏస్ వాహనాలపై తీసుకెళ్లే బరువైన ఇనుప చువ్వలు కింద పడిపోతున్నాయి. ఇటీవల చింతల్‌లో ఓ ట్రాలీ ఆటోలో పది క్వింటాళ్ల బరువును వేసుకుని వెళ్లాల్సి ఉండగా, 20 క్వింటాళ్ల పైపులు వేసుకెళ్లడంతో వాహనం అదుపు తప్పి కింద పడిపోయాయి. ముందు వెళ్తున్న కారుపై పడటంతో అద్దం ధ్వంసమైంది. ఒకవేళ ఆ సమయంలో ద్విచక్ర వాహనదారులుంటే జరిగే ప్రమాదానికి ఎవరు బాధ్యత వహి స్తారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి వాటిని నియంత్రిం చాల్సిన అధికారులు పట్టించుకోకపోవడం వల్లే ఇలా గూడ్స్ వాహనదారులు నిబంధనలు పాటించడంలేదని, సంబంధిత అధికారులు పరిమితికి మించి లోడ్‌తో వెళ్లే వాహనాలపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



చెత్త వేసిన వారితో మాట్లాడుతున్న మున్సిపల్ అధికారులు

బహిరంగ ప్రదేశంలో చెత్త వేసిన వారికి జరిమానా

దుండిగల్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : దుండిగల్ మున్సిపల్ పరిధిలోని బహదూర్‌పల్లి వార్డు 2 బీహెచ్‌ఈఎల్‌కు వెళ్లే రోడ్డులో చెత్త వేస్తున్న వారికి మున్సిపల్ అధికారులు జరిమానా విధించారు. కమిషనర్ ఆదేశాల మేరకు రోడ్డుపై చెత్త వేస్తున్న వారిని గుర్తించిన శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ సుభాష్, ఎన్విరాన్మెంట్ ఇంజినీర్ సాత్విక్‌లు రూ.1000 జరిమానా విధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయడం నేరమని, అలా వేసిన వారిని సీసీ కెమెరాలలో గుర్తించి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం మీ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఎలాంటి రోగాలు రావని, ఇంటి ముందుకు వచ్చే స్వచ్ఛ ఆటోలకు తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జవాన్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

గేటు మీదపడి బాలుడి మృతి



ఆకాష్ (ఫైల్)

దుండిగల్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): నిర్మాణదారుల నిర్లక్ష్యం ఓ బాలుడి ఉసురు తీసింది. ఇనుప గేటు మీద పడి చిన్నారి ప్రాణాలు కోల్పోయాడు. దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం ఈ హృదయ విదారక ఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం కుక్కునూరు గ్రామానికి చెందిన నవీన్, మీనా దంపతులు ఉపాధి నిమిత్తం పదేళ్ల క్రితం బౌరంపేట వచ్చి ఉంటున్నారు. వీరికి ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు ఆకాష్(7) స్థానికంగా ఒకటో తరగతి చదువుతున్నాడు. ఇలా ఉండగా, గురువారం ఉదయం బౌరంపేటలోనే మరో ప్రాంతంలో కొత్తగా నిర్మిస్తున్న భవనం వద్ద కాపలాదారులుగా పని చేస్తున్న తాత, నానమ్మల వద్దకు ఊరి నుంచి వచ్చిన తన అమ్మమ్మను తీసుకుని వెళ్లాడు. అక్కడ తన తమ్ముడితో కలిసి ఆడుకుంటుండగా నిర్మాణంలో ఉన్న భవనం వద్ద ఉన్న ఇనుప గేటు ప్రమాదవశాత్తు ఆకాష్ మీద పడిపోయింది. తలకు బలమైన గాయాలు కావడంతో బాలుడు అక్కడికక్కడే మృతి చెందాడు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు ఇద్దరు బిల్డర్లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని దుండిగల్ పోలీసులు తెలిపారు.

అప్పుల బాధతో యువకుడి ఆత్మహత్య



హరీష్ (ఫైల్)

పేట్‌బషీరాబాద్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): ఉరేసుకొని యువకుడు ఆత్మహత్య చేసుకొన్న ఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో గురువారం జరిగింది. సిద్దిపేట జిల్లా రాంపురం గ్రామానికి చెందిన దుబ్బాక హరీష్(26) ఇరవై రోజుల క్రితం ఉపాధి నిమిత్తం నగరానికి వచ్చాడు. సుచిత్ర పరిధిలోని జయశ్రీ బాయ్స్ హాస్టల్‌లో ఉంటూ ర్యాపిడో నడిపిస్తూ జీవిస్తున్నాడు. ఊరులో ఉన్నపుడు వ్యవసాయం చేసేవాడు. దీంతో అప్పులు ఎక్కువ కావడంతో తీవ్ర మనస్తాపానికి గురైన హరీష్ బుధవారం సాయంత్రం తానుంటున్న హాస్టల్‌లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇది గమనించిన వసతి గృహం నిర్వాహకులు మృతుడి కుటుంబసభ్యులకు, పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులుఘటనా స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. తల్లి రాజేశ్వరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పేట్‌బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నాలా వాల్ నిర్మాణ పనుల పరిశీలన

అల్లాపూర్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ పరిధిలోని సఫ్దర్ నగర్‌లో రూ.98 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న నాలా వాల్ పనులను కార్పొరేటర్ సబీహా బేగం గురువారం పరిశీలించారు. డివిజన్‌లోని బస్తీలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని ఆమె పేర్కొన్నారు. వాల్ నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులకు, కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో సఫ్దర్‌నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు అబ్దుల్ హమీద్, కృష్ణ, షేక్ రఫీఖ్, అబ్దుల్ సలీం పాల్గొన్నారు.



ఆలయం వద్ద నిరసన తెలుపుతున్న బీజేపీ నేతలు, స్థానికులు

విగ్రహం ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

దుండిగల్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బహదూర్‌పల్లిలోని కాకతీయ వెంచర్‌లో నల్లపోచమ్మ ఆలయం వద్ద విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఆలయ వద్ద బీజేపీ నేతలు, స్థానికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు పీసరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ, పోలీసులు, ఫోరెన్సిక్ అధికారులు క్లూస్‌ను సేకరించి నల్లపోచమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సొసైటీ నాయకులు సురేందర్‌రెడ్డి, ఏటయ్య గౌడ్, బ్రహ్మం, మహిపాల్‌రెడ్డి, సీతారాంరెడ్డి, లక్ష్మీరెడ్డి, శ్రీపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మ్యాన్‌హోల్‌కు మరమ్మతులు చేపట్టాలి

కుత్బుల్లాపూర్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ డివిజన్ పాపయ్యయాదవ్ నగర్ ఒకటవ రోడ్డు మధ్యలో ఉన్న మ్యాన్‌హోల్ లోపలికి కుంగిపోయింది. భారీ వాహనాలు రావడంతో మ్యాన్‌హోల్ పైకప్పు కుంగిందని, వాహనదారులు, పాదచారులు అందులో పడిపోకుండా స్థానికులు ఓ కట్టెను హెచ్చరిక బోర్డుగా ఏర్పాటు చేశారు. మరమ్మతులు చేయించి ప్రమాదాలను అరికట్టాలని స్థానికులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.



రోడ్డు మధ్యలో కుంగిపోయిన మ్యాన్‌హోల్

వీధి దీపాలకు టైమర్లు ఏర్పాటు చేయాలి

కుత్బుల్లాపూర్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని న్యూవివేకానందనగర్ నుంచి దత్తాత్రేయనగర్ వెళ్లే రోడ్డు రిచ్ సెలూన్ రోడ్డులో విద్యుత్ దీపాలు పగటి పూట కూడా వెలుగుతున్నాయి. ప్రతి రోజూ ఇలాగే వెలుగుతున్నాయని, టైమర్లను ఏర్పాటు చేసి విద్యుత్‌ను పొదుపు చేయాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.



రిచ్ సెలూన్ రోడ్డులో పగలే వెలుగుతున్న వీధి దీపం



కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌కు వినతిపత్రం ఇస్తున్న మయూరీనగర్ కాలనీ వాసులు

అసంపూర్తి పనులను త్వరలో పూర్తిచేస్తాం

● కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

మియాపూర్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే సహకారంతో మియాపూర్ డివిజన్ పరిధిలో అసంపూర్తిగా మిగిలిన అభివృద్ధి పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. తమ ప్రాంతంలో సమస్యలు పరిష్కరించాలని మియాపూర్ మయూరీనగర్ కాలనీ వాసులు గురువారం కార్పొరేటర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. కాలనీ వాసులు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను స్వయంగా పర్యటించి అధికారులు, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానన్నారు. కాలనీలో అసంపూర్తిగా మిగిలిన సీసీ రోడ్డు నిర్మాణం, యూజీడీ పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. తాగునీరు, డ్రైనేజీ పనులను దశలవారీగా పూర్తిచేస్తామని చెప్పారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు రామరాజు, కిషోర్, హరికృష్ణ, ప్రవీణ్‌రెడ్డి, రమణారెడ్డి, రాఘురామరాజు తదితరులు పాల్గొన్నారు.



శ్మశానవాటిక గోడను కూల్చి ఏర్పాటు చేసిన టీ దుకాణం

టీ స్టాల్ ఏర్పాటుకు శ్మశానవాటిక ప్రహరీ ధ్వంసం

గచ్చిబౌలి, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని మసీద్‌బండలో ఓ వ్యక్తి ఆక్రమించిన స్థలంలో టీస్టాల్ నడిపేందుకు సన్నాహాలు చేస్తున్నాడు. గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తన స్వలాభం కోసం ప్రభుత్వ పాఠశాల పక్కన ఉన్న హిందూ శ్మశానవాటిక ప్రహరీని కూల్చి గేటును ధ్వంసం చేశాడు. టీ స్టాల్‌కు సంబంధించిన డబ్బాను ఏర్పాటు చేశాడు. రాత్రికి రాత్రే ఈ ఏర్పాట్లు చేసినట్లు స్థానికులు తెలిపారు. ప్రహరీ గోడ కూల్చి గేటును ధ్వంసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని స్థానికులు కోరుతున్నారు.



అధికారులతో కలిసి సీవరేజ్ లైన్ వేసే ప్రాంతాన్ని పరిశీలిస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

సీవరేజ్ లైన్ పనులు త్వరలో ప్రారంభిస్తాం

● కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

హైదర్‌నగర్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ హెచ్‌ఎంటీ హిల్స్ కాలనీ, ఇందిరానగర్ కాలనీ వరకు నూతనంగా నిర్మించే సీవరేజ్ లైన్ కోసం విద్యుత్, హెచ్‌ఎండబ్ల్యూఎస్‌ఎస్‌బీ అధికారులతో కలిసి జాయింట్ పరిశీలనలో కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. హెచ్‌టీ లైన్ కింద నుంచి ఉన్నందున అధికారులు పరిశీలించి సమస్యను పరిష్కరిస్తారన్నారు. త్వరలోనే పనులు ప్రారంభించి పూర్తిచేస్తామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని, డివిజన్ అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఏఈ ప్రియాంక, సూపర్‌వైజర్ నరేంద్ర, ఎలక్ట్రికల్ ఏఈ దయానంద్, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహదేవ్, నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.



బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోని సత్యసాయి మందిరం

రేపటి నుంచి సత్యసాయి శత జయంతి ఉత్సవాలు

భెల్‌కాలనీ, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): శనివారం నుంచి తొమ్మిది రోజుల పాటు నిర్వహించే సత్యసాయి శత జయంతి ఉత్సవాలకు బాబా మందిరం ముస్తాబవుతోంది. బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోని మందిరంలో సత్యసాయి 100వ జయంతి సందర్భంగా భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. శనివారం 15వ తేదీ నుంచి ఈ నెల 23 వరకు ఉత్సవాలు నిర్వహించనున్నారు. శనివారం ఓంకారం, సుప్రభాతం, నగర సంకీర్తన, వేద పారాయణం, వాడల్లో చీరలు, దుప్పట్ల పంపిణీ కార్యక్రమాలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. ప్రతిరోజూ విశేష పూజలు, భజనలతో పాటు 16న సాయి గాయత్రి పారాయణం, 17న శివపార్వతి కల్యాణం, 18న దుర్గాసప్తశతి పారాయణం, 19న సామూహిక సత్యసాయి వ్రతాలు, 20న తండూలార్చన, 21న వాడల్లో నారాయణ సేవ, 22న సాయిగాయత్రి పారాయణం, 23న మహానారాయణ సేవతో శతజయంతి ఉత్సవాలు ముగుస్తాయి.



నియామకపత్రం అందుకుంటున్న సునీత

ట్రాన్స్‌కో 1104 యూనియన్ వైస్ ప్రెసిడెంట్‌గా సునీత

హైదర్‌నగర్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో విద్యుత్ కార్మికుల సమస్యలపై పోరాడుతున్న ట్రాన్స్‌కో 1104 యూనియన్ వైస్ ప్రెసిడెంట్‌గా కూకట్‌పల్లిలోని అడ్డగుట్టకు చెందిన కమ్మిలి సునీత నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు జి.సాయిబాబా నుంచి సునీత నియామకపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా సునీత తనకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని ఆమె పేర్కొన్నారు.

మురుగుతో ఇక్కట్లు

- నిత్యం మురుగు నీటితో అవస్థలు పడుతున్న ప్రేంనగర్ ఏ, బీ బస్తీల వాసుల
- ఏళ్ల తరబడి పరిష్కారం కాని సమస్య
- అనారోగ్యాల బారిన పడుతున్న ప్రజలు
- ఫిర్యాదులకు స్పందించని అధికారులు, ప్రజాప్రతినిధులు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న రెండు కాలనీలవాసులు

గచ్చిబౌలి, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని కొండాపూర్ డివిజన్ న్యూహఫీజ్‌పేట ప్రేంనగర్ ఎ, బి బస్తీలలో ప్రజలు మురుగునీటితో సావాసం చేస్తున్నారు. ఏడాది పొడవునా ఈ బస్తీల్లో అంతర్గత రహదారులపై మురుగునీరు ఏరులై పారుతోంది. దుర్వాసన, దోమల విజృంభణతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. అనారోగ్యాల బారిన పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని పలుమార్లు స్థానిక కార్పొరేటర్‌తో పాటు నాయకుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో వచ్చి ఊకదంపుడు ఉపన్యాసాలతో ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకోవడం తప్ప సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. జీహెచ్‌ఎంసీ, వాటర్ వర్క్స్, సీవరేజ్ అధికారులకు సైతం ఫిర్యాదు చేశామని, ఎలాంటి ఫలితం లేదని చెబుతున్నారు. చిన్న పిల్లలు పాఠశాలలకు వెళ్లి రావాలంటే జంకుతున్నారని, మురుగునీటిలో రాకపోకలు చేస్తూ అనారోగ్యాలకు గురవుతున్నారని రెండు కాలనీల వాసులు వాపోతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని, లేని పక్షంలో బస్తీ వాసులందరం కలిసి జోనల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని స్థానికులు హెచ్చరించారు.

కార్పొరేటర్ స్పందించాలి



సమస్యను పలుమార్లు కార్పొరేటర్ హమీద్‌పటేల్ దృష్టికి తీసుకువెళ్లాం. ఆయన బస్తీలను సందర్శించి సమస్యను పరిశీలించారు. డ్రైనేజీ లైన్లను శుభ్రం చేయిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటి వరకు పనులు చేయించలేదు. ఇప్పటికైనా కార్పొరేటర్ స్పందించి సమస్యను పరిష్కరించాలి.

- వెంకటేష్, ప్రేంనగర్-బి బస్తీ



బస్తీలలో రోడ్లపై పారుతున్న మురుగు



ఎమ్మెల్యే పరిశీలించి వదిలేశారు



ప్రేంనగర్ ఏ, బి బ్లాక్‌లో మురుగునీటి సమస్యను ఎమ్మెల్యే గాంధీ దృష్టికి తీసుకువెళ్లాం. ఆయన అధికారులతో కలిసి కాలనీకి వచ్చారు. సమస్యను పరిశీలించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆ తర్వాత మళ్లీ బస్తీకి రాలేదు, సమస్యను పరిష్కరించలేదు.

- మల్లేష్, స్థానికుడు

మద్యం షాపు వద్దంటూ మహాధర్నా



మద్యం షాపు వద్దంటూ ధర్నా చేస్తున్న కాలనీవాసులు

హైదర్‌నగర్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి భాగ్యనగర్ కాలనీ ప్రధాన రహదారిలోని ఓ సెల్లార్‌లో ఉన్న వైన్ షాపును తొలగించాలంటూ భాగ్యనగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు గురువారం ధర్నా చేపట్టారు. ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ధర్నా నిర్వహించారు. ఇటీవల విడుదల చేసిన మద్యం టెండర్లలో మరోసారి కృష్ణవేణి బిల్డింగ్‌లోని సెల్లార్‌లో వైన్‌షాపు నిర్వహించడం ద్వారా తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానిక మహిళలు వాపోయారు. మెట్రోకి దగ్గరగా ఉండడం, పక్కనే విద్యా సంస్థలు, సాయిబాబా ఆలయం ఉన్నా మద్యం షాపు నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. ఉదయం, సాయంత్రం, రాత్రిఅనే తేడా లేకుండా మందుబాబులు తాగి చిందులేస్తున్నారని, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని వాపోయారు. మద్యం తాగి సమీపంలోని పార్కులో పడుకుంటున్నారని, పోలీసులు, మున్సిపల్ సిబ్బంది నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జోనల్ అధికారులతో పాటు ఎక్సైజ్ అధికారులు వెంటనే స్పందించి ఇక్కడి నుంచి మద్యం షాపును తొలగించాలని కాలనీవాసులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, పెద్ద సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డు పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలి

హైదర్‌నగర్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్‌కాలనీ ఫేజ్-1 సాయి కల్యాణ మండపం వెనుకవైపు రూ.25లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీపడకుండా పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్మాణం పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో శివరాజ్‌గౌడ్, పోశెట్టిగౌడ్, వెంకటేష్‌గౌడ్, రఘు, నరసింగరావు, కృష్ణయ్య, ఖాదీర్, ఇజాక్, గోపీచంద్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

16న బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లో అథ్లెటిక్ మీట్



పోటీల వివరాలను వెల్లడిస్తున్న నిర్వాహకులు

భెల్‌కాలనీ, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): సంగారెడ్డి జిల్లా మాస్టర్ అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా స్థాయి అథ్లెటిక్ మీట్ నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోని హాకీ మైదానంలో ఈ నెల 16న నిర్వహిస్తున్న క్రీడా పోటీల వివరాలను భెల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కన్వీనర్ బి.గురవారెడ్డి, నిర్వాహకులు సోము సత్యనారాయణ, ఎస్.అంతిరెడ్డి, బి.శంకర్, కె.ప్రసాద్, జి.రాఘవరావు, ఎ.సుమలత వెల్లడించారు. 30 సంవత్సరాలు పైబడిన వారు పోటీలకు అర్హులని, పురుషులు, మహిళల విభాగాల్లో వేరువేరుగా ఆదివారం ఉదయం 7 గంటల నుంచి పోటీలు ప్రారంభమవుతాయన్నారు. జిల్లా వ్యాప్తంగా దాదాపు 250 మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొంటారన్నారు. ప్రతి క్రీడాకారుడు గరిష్ఠంగా మూడు పోటీల్లో పాల్గొనవచ్చారు.

ఈ విభాగాల్లో పోటీలు..

రన్నింగ్‌లో 100 మీటర్లు, 200 మీటర్లు, 400 మీటర్లు, 800 మీటర్లు, 1500 మీటర్ల విభాగాల్లో పోటీలు ఉంటాయని చెప్పారు. లాంగ్ జంప్, ట్రిపుల్ జంప్, డిస్కస్‌త్రో, జావెలిన్‌త్రో, పోటీలు జరుగుతాయని, నడక పోటీలను వివిధ విభాలుగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోటీల్లో పాల్గొనాలనుకునే క్రీడాకారులు గుర్తింపు కార్డుతో హాజరవ్వాలని, పోటీల్లో గెలిచిన వారు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటాని వారు పేర్కొన్నారు. ఇతర వివరాల కోసం 9866349719, 9866256168లలో సంప్రదించాలని సూచించారు.



సమావేశంలో మాట్లాడుతున్న సుజనప్రభ

సమాజానికి ఉపయోగపడే పనులు చేయాలి

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): ఎన్ని రోజులు బతికామన్నది ముఖ్యం కాదని, జీవించి ఉన్నంత కాలం సమాజానికి ఏ విధంగా ఉపయోగపడ్డాం అనేది ఆలోచించాలని వక్తలు అన్నారు. కేపీహెచ్‌బీ సప్త శక్తి సంఘం కార్యక్రమం గురువారం కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్-1లోని సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సరస్వతీ పీఠం తెలంగాణ ప్రాంత బాలిక విద్య ప్రముఖ్ డా.పీచార నీలిమారావు హాజరయ్యారు. ఆడ, మగ పిల్లల మధ్య వ్యత్యాసం లేకుండా చూడాలని, బాగా చదివించి ప్రయోజకులను చేయాలని ఆమె సూచించారు. పిల్లల ప్రవర్తన, తోటి వారికి సహాయం తదితర అంశాలపై విపులంగా వివరించారు. సుజనప్రభ, కోన లక్ష్మీకుమారి, లక్ష్మీవర్ధని మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ, విలువలతో కూడిన నడవడిక, విద్య, ఉద్యోగం, సేవా రంగాల్లో రాణించే అంశాల గురించి వివరించారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తే విజయాలు సొంతం అవుతాయన్నారు. మహిళల హక్కులు, సమాజాభివృద్ధికి చేస్తున్న కృషిని గుర్తించి విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వరలక్ష్మీ, లయన్స్ క్లబ్ బంజారాహిల్స్ కెల్లా శ్రీలతను సన్మానించారు.

సైబర్ నేరాలు, డ్రగ్స్‌పై విద్యార్థులకు అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సీఐ నర్సింహరాజు

కూకట్‌పల్లి, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): సైబర్ నేరాలు 80 శాతం వరకు మొబైల్ ద్వారనే జరుగుతున్నాయని బాలానగర్ ఎస్‌హెచ్‌వో నర్సింహరాజు తెలిపారు. బాలానగర్‌లోని బ్రైట్ కాన్వెంట్ హైస్కూల్‌లో విద్యార్థులకు బాలానగర్ ఎస్‌హెచ్‌వో, ఎస్సై సరితారెడ్డి సైబర్‌దాడులు, మాదకద్రవ్యాలతో కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్‌హెచ్‌వో మాట్లాడుతూ.. ఈజీ మనీ పేరుతో వచ్చే ఫోన్‌కాల్స్, మెసేజ్‌లు మోసపూరితమైనవిగా గుర్తించాలన్నారు. డిజిటల్ అరెస్ట్ పేరిట సైబర్‌నేరగాళ్లు బెదిరింపులకు పాల్పడుతున్నారని, అసలు డిజిటల్ అరెస్ట్ అనేదే ఉండదన్నారు. అపరిచితుల నుంచి వచ్చే ఏపీకే ఫైల్స్, మెయిల్స్ తెరవకూడదన్నారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులకు సైబర్‌దాడులపై అవగాహన కల్పించాలని సూచించారు. ఆన్‌లైన్‌లో అపరిచితులకు దూరంగా ఉండాలని, బ్యాంకు లావాదేవీలు, ముఖ్యంగా ఓటీపీలు ఎవరికీ చెప్పవద్దని, ఏ బ్యాంకు సిబ్బంది కూడా ప్రజలను ఖాతా వివరాలు అడగరని చెప్పారు.

డ్రగ్స్‌కు అలవాటు పడితే జీవితం అంధకారమే..

మాదకద్రవ్యాలకు అలవాటు పడితే భవిష్యత్తు నాశనమవుతుందని ఎస్‌హెచ్‌వో నర్సింహరాజు అన్నారు. డ్రగ్స్‌కు విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. మాదకద్రవ్యాల నివారణకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై పెట్టుకున్న ఆశలు వమ్ముచేయకుండా చక్కగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



ట్రాన్స్‌ఫార్మర్ వద్ద వైర్లను పరిశీలిస్తున్న ఏడీఈ మాణిక్యాలు

విద్యుత్ అధికారుల బస్తీబాట

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ సమస్యలకు సత్వరమే పరిష్కారం చూపుతున్నట్లు టీజీఎస్‌పీడీసీఎల్ కేపీహెచ్‌బీ ఏడీఈ మాణిక్యాలు అన్నారు. ఈ మేరకు కేపీహెచ్‌బీ సెక్షన్ పరిధిలోని రోడ్డు నంబర్-1లో గురువారం సీనియర్ అకౌంట్ ఆఫీసర్ రవికుమార్, ఏఈ బొనిగాల విజయప్రకాష్‌తో కలిసి సంక్షేమ సంఘం సభ్యులు, స్థానిక ప్రజలతో చర్చించారు. బస్తీబాటలో భాగంగా ట్రాన్స్‌ఫార్మర్లు, కేబుల్ వైర్లు, సర్వీస్ వైర్లు ఇతరత్రా సమస్యలు ఏమైనా ఉంటే మా దృష్టికి తీసుకొస్తే తక్షణమే పరిష్కరిస్తామని స్థానికులకు హామీ ఇచ్చారు.

ఇష్టారాజ్యంగా బ్యానర్లు, ఫ్లెక్సీల ఏర్పాటు



జేఎన్‌టీయూ చౌరస్తాలో అధికార ఫ్లెక్సీ ఉంచి మిగతా వాటిని చించివేసిన ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీలో ఫ్లెక్సీలు, బ్యానర్లు ఇష్టారాజ్యంగా ఏర్పాటు చేస్తున్నారు. కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిళ్ల పరిధిలో అధికారుల కనుసన్నల్లోనే వ్యాపారులు, రాజకీయ నాయకులు జీహెచ్‌ఎంసీ ఖజానాకు గండి పడేలా కొందరు ఉద్యోగుల వ్యవహారం ఉందనే ప్రచారం జరుగుతోంది. నిజాంపేట్ క్రాస్ రోడ్డు, జేఎన్‌టీయూ, నెక్సస్ మాల్, రమ్య గ్రౌండ్, టెంపుల్ బస్టాపు, కేపీహెచ్‌బీ కమాన్, మూసాపేట్, కూకట్‌పల్లి వై జంక్షన్, నర్సాపూర్ చౌరస్తా ప్రాంతాల్లో రౌండ్ ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారు.

అధికారుల తీరుపై విమర్శలు..

అధికార పార్టీ నాయకులు, ఆమ్యామ్యాలు ఇచ్చే వారివి మాత్రం తీసేయకుండా ఉంటున్నారట. ఎన్‌ఫోర్స్‌మెంట్ వెహికల్ వచ్చిదంటే చాలు వారు అడిగినంత ముట్టజెప్పాల్సిందేనట. లేదంటే చించేస్తాం.. తొలగిస్తాం అంటూ బెదిరించడం కామన్ అయిందని కేపీహెచ్‌బీలో చర్చించుకుంటున్నారు. తాజాగా అధికార పార్టీకి చెందిన ఒక ఫ్లెక్సీ ఉంచి మిగతా వాటిని తీసేయడం చర్చనీయాంశమైంది. అత్యంత రద్దీ కూడళ్లలో ఇటువంటివి ఏర్పాటు చేయడం తప్పు. కానీ రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గి వారాల తరబడి ఉంచడం ఎంత వరకు కరెక్ట్ అని జనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పుట్టిన రోజు, పెళ్లిరోజు, షోరూం ప్రారంభం, ఎగ్జిబిషన్, సినీ, రాజకీయ నాయకులకు స్వాగతం, కళాశాలల ప్రారంభోత్సవం, కార్తీక వనభోజనాలు, రాజకీయ నాయకుల జయంతి, వర్ధంతి కోసం ఎటువంటి అనుమతులు లేకుండా జంట సర్కిళ్ల పరిధిలో రోజూ ఎక్కడో ఓ చోట వీటిని ఏర్పాటు చేస్తూనే ఉంటారు. అరికట్టాల్సిన అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఫ్లెక్సీలను ఎంత ప్రమాదకరంగా ఏర్పాటు చేస్తున్నా జీహెచ్‌ఎంసీ, ట్రాఫిక్ అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.